జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శనివారం | 21-09-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 130 పేజీలు: 8 వెల : రూ.7







# కంచిలి టు.. కబేళాకు..!

* మకరాంపురం పశువుల సంత నుంచి హైదరాబాద్, ముంబైకి తరలింపు
* పశువులను వాహనాల్లో బంధించి తరలిస్తున్న దళారులు
* తరలింపు సమయంలో కనీస నిబంధనలు పాటించని వైనం
* మూగజీవాల అరణ్య రోదన
* సుమారు 20 మంది వరకు ఈ దందా చేస్తున్న బ్రోకర్లు
* వీరికి ఓ బడా నేత అండదండలు
* కొందరు కంచిలి పోలీసుల కనుసన్నల్లోనే
* వారికి నెలవారీ మామూళ్లు
* పశువుల సంతతో కోట్లలో ఆదాయం
* పంచాయతీకి మాత్రం రూపాయి రాని ఆశీలు
* గతంలో ఈ అక్రమ దందాను అడ్డుకున్న ఓ మండల అధికారి
* బదిలీ చేయించి మరీ పెత్తనం చేస్తున్న ఓ నేత
* కన్నెత్తి చూడని పోలీసు అధికారులు



శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు 20 (వార్త):

కంచిలి మండల కేంద్రానికి సమీపంలోని మకరాంపురంలో జాతీయ రహదారికి ఆనుకున్న ఉన్న పశువుల సంతలో ఆదివారం నాడు కోట్లలో పశువుల అమ్మకాలు సాగుతున్నాయి. ఆంధ్రా, ఒడిశా సరి హద్దు గ్రామాల నుంచి పశువులను ఇక్కడకు దళారులు తీసుకువస్తుంటారు. వాటిని హైదరాబాద్, కరీంనగర్, ముంబై తదితర ప్రాంతాలకు చెందిన వ్యాపారులకు విక్రయిస్తుంటారు. ఈ పశువులను ఆయా ప్రాంతాల్లో కబేళాలకు తరలిస్తూ కాసులు చేసుకుంటున్నారు. ఈ పశువుల సంతలో సుమారు 20 మంది దళారులు ఈ దందాను కొనసాగిస్తున్నారు. వీరందరికీ ఒక బాస్ ఉన్నాడు. హైదరాబాద్, ముంబై నుంచి వ్యాపారులతో డీల్ చేస్తుంటాడు. లావాదేవీలన్నీ ఇతగాడే చేస్తుంటాడు. ఆయన చెప్పిందే రేటు. ఎవరు కూడా అతని మాటను ధిక్కరించరు. ఆయన ఎప్పుడూ సంతకు రాడు. నమ్మకస్తులైన దళారులతో ఈ వ్యాపారం సాగిస్తుంటాడు. కొం దరు కంచిలి పోలీసులకు నెలవారీ మామూళ్లు ఇస్తుంటారు. దీంతో వారు ఇటువైపుగా కన్నెత్తి చూడరు. దాడులు ఏమైనా ఉన్నాయంటే ముందుగానే వారే దళారులకు సమా చారం ఇస్తుంటారు. కంచిలి సంత నుంచి పశువులు వ్యాన్లలో ఎక్కించి కబేళాలకు తరలిస్తున్నారు. పోలీసులు, రాజకీయ నేతల పలుకుబడి ఉన్న వ్యక్తుల హయంలోనే ఈ దందా జరుగుతోందని, తమను ఎవరేం చేయలేరని కొందరు దళారులు చెబుతుండడం గమనార్హం. పశువుల తరలింపు అంతా గుట్టుచప్పుడు కాకుండా కంటైనర్ల ద్వారా జరుగుతోంది. పశువులు అరవకుండా వాటి మూతులకు గుడ్డలు కట్టీ బంధించి వాహనాల్లో తరలిస్తున్నారు. మున్ముందు ఇలానే పశువుల తరలింపు సాగితే శ్రీకాకుళం జిల్లాలో పాడిపశువులు అంతరించిపోయే అవకాశం ఉంది. మకరాంపురం పంచాయతీకి కోట్లలో ఆదాయం వస్తున్నా.. పంచాయతీకి మాత్రం ఒక్క రూపాయి ఆశీలు చెల్లించడం లేదు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. ఇచ్ఛాపురం సర్కిల్ పరిధిలో పోలీసు అధికారులు కొత్తగా బాధ్యతలు తీసుకున్న వారు మొదట్లో సంతకు వెళ్లి హడావిడి చేస్తుంటారు. ఆ తర్వాత వారు ఎందుకు సైలెంట్ అవుతుంటారో ఆ పెరుమాళికే ఎరుక. గతంలో ఈ సంతలో అక్రమ దందాను ఓ మండల అధికారి అడ్డుకున్నారు. దీంతో ఓ నేత మరీ పూనుకుని మండల అధికారిని ఇక్కడి నుంచి వేరే చోటుకు బదిలీ చేయించారు. దీంతో ప్రస్తుతం ఉన్న కొందరు మండల అధికారులు.. తమకెందుకులే అన్న ధోరణిలో ఉన్నారు. ఇచ్చింది పుచ్చుకుని సైలెంట్‌గా ఉండడమే మేలని భావిస్తున్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి స్ట్రిక్ట్ ఉంటారని టాక్ ఉంది. ఆయన పశువుల తరలింపుపై దృష్టి సారిస్తే ఈ అక్రమ దందాకు అడ్డుకట్టపడుతుందని పలువురు భావిస్తున్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పాలకొండ డిఎస్పీగా రాంబాబు



పాలకొండ, సెప్టెంబర్ 20 (వార్త): పాలకొండ డివిజన్‌కు నూతన డిఎస్పీగా ఎం.రాంబాబు నియమితులయ్యారు. శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఉత్తలాంధ్ర ఆరాధ్య దైవమైన శ్రీ కోట దుర్గమ్మను దర్శించుకున్నారు. అక్కడ దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఈవో మురళీకృష్ణ, కోటదుర్గ ఆలయ అర్చకులు దార్లపూడి లక్ష్మీ నరసింహ ప్రసాద్‌లు ఆయనకు ఘన స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తనను కలిసిన విలేకరులతో డిఎస్పి రాంబాబు మాట్లాడుతూ ఈ ఏడాది దసరా నవరాత్రి ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటారని హామీలు ఇచ్చారు. అలాగే ట్రాఫిక్ నియంతనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట సీఐ చంద్రమౌళి, ఎస్సై ప్రయాగమూర్తి, డిఎస్పీ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# నీరందక తోటపల్లి ఆయకట్టు రైతుల ఆవేదన



వంగర, సెప్టెంబర్ 20 (వార్త): వంగర మండలం వరకూ చూస్తే చుట్టూ నీటి వనరులు ఎన్నో పుష్కలంగా ఉన్నప్పటికీ రైతుల యొక్క సాగు భూములకు మాత్రం నీరు అందటం లేదు. తోటపల్లి ప్రాజెక్టు కాల్వలను పరిశీలిస్తే ఈ విషయం వెల్లడైంది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేరుకి మాత్రం పుష్కలమైన నీటి వనరులు ఎన్నెన్నో ఉన్నాయి. అయినను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి పరిస్థితిలో రైతులు నీటి కోసం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ నాన్న తంటాలు పడుతున్నారు. ఇటు తోటపల్లి పాత బ్యారేజ్,కొత్త ప్రాజెక్టు, పెదంక్లాం కాల్వ, మడ్డువలస ప్రాజెక్టు,సువర్ణ ముఖీ నదీ ఓపెన్ హెడ్ ఛానెల్స్ ఉన్నాయి. ఏ జిల్లాలో కానీ, రాష్ట్రంలో ఎక్కడ చూసినప్పటికీ ఈ మండలంలోని సాగు నీటి వనరులు అనేకం ఉన్నప్పటికీ నిత్యం ఏదో కాల్వల నుండి సాగునీరు అందక పోవటంతో, నీటి కోసం రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొనక తప్పటం లేదు. తోటపల్లి పాత బ్యారేజ్ కుడి కాల్వ నుండి గత కొన్ని నెలలుగా తోటపల్లి కుడి కాల్వ ఆయకట్టు శివారు గ్రామాలైన వంగర, శివ్వాం, ఎం.సీతారాంపురం, తలగాం, తదితర గ్రామాలకు చుక్క నీరు అందటం లేదని ఆయకట్టు రైతులు కన్నీటి పర్యంతరం అవుతూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా కుడికాల్వకు కొంత వరకూ సమీపాన ఉన్నటువంటి కొత్తవలస, కొండచాకరాపల్లి, కొప్పర, మద్దివలస, తదితర గ్రామాలకు గత కొన్ని రోజులుగా సాగునీరు అందటం లేదని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటుగా ఇటీవలన మండుతున్న ఎండలకు, సాగునీరు అందక పోవటం తోరైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం ఈ మండలంనకు సంబంధించి తోట పల్లి పాత బ్యారేజీ కుడి కాల్వ నుండి మొత్తం 10 గ్రామాల ప్రజలు నీటి కోసం ఎదురుచూస్తున్నారు. తోటపల్లి కొత్త బ్యారేజ్ కుడికాల్వ నుండి ఈ మండలం వరకూ చూసుకొంటే, మండలంలో



బాగింపేట, నీలయ్యవలస, శ్రీహరిపురం, మరువాడ, సీతాదేవిపురం కొత్త మరువాడ తదితర గ్రామాలకు సాగు నీరు సరఫరా కావలసి ఉంటుంది. ఇంతవరకూ ఒక్క చుక్క నీరు పంటపొలాలకు సాగునీరు అందటం లేదన్నది ఆయకట్టు రైతులు బహిరంగంగా ఆరోపణలు గుప్పిస్తూ, సంబంధిత అధికారులపై మండి పడుతున్నారు.ఇటీవలన బాగెంపేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సందర్శన కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి డిప్యూటీ కలెక్టర్ సంధీకుమార్ కు ఆగ్రామ రైతులు ఈ విషయాన్ని ఆయన వద్ద వెల్లడించిన సంగతి విధితమే.అయినప్పటికీ ఇంతవరకూ అక్కడ ఆయకట్టు పొలాలకు నీరు సరఫరా కావడం లేదు.దీంతో ఆయకట్టు పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా మన్యం పార్వతీపురం జిల్లా,సీతానగరం మండల పరిధిలో నుండి పెదంక్లాం కాల్వ నుండి సాగు నీరు మండలంలో గల కోనంగిపాడు,ఇరువాడ, చంద్రంపేట, చౌదరివలస గ్రామాలకు నీరు అందటం లేదని ఆయా గ్రామాల రైతులు అవేదన వ్యక్తం చేశారు. మడ్డువలస ప్రాజెక్టు నుంచి మాత్రం ఈ మండలం వరకూ సాగు నీరు సక్రమంగా పంట భూములకు నీరు సరఫరా అవుతుంది.సంబంధిత నీటి పారుదల అధికారులు పట్టించుకొని ఇప్పటికైనా వేలాది ఎకరాల సాగు పోలాలకు నీరు సరఫరా అయ్యేటట్లు చూడాలని సర్వత్రా రైతులు కోరుతున్నారు. తోటపల్లి పాత బ్యారేజ్ ఏఈ రాజశేఖర్ ను సంప్రదించగా సాగు నీరు అందించటానికి తమ సిబ్బంది కాల్వల పర్యటనకు వెళ్లినట్లు వెల్లడించారు.

## వ్యవసాయ శాఖ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, సెప్టెంబర్ 20 (వార్త): పాతపట్నం నియోజకవర్గంలో వ్యవసాయాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ జె.ఢిల్లీరావును అమరావతిలో కలిసి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు వినతి పత్రం అందజేశారు. అలాగే పాతపట్నం నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయాధారిత నియోజవర్గమని రైతులకు ఎరువులు, విత్తనాలు, యంత్రాలు సబ్సిడీపై సకాలంలో అందించాలని ఎమ్మెల్యే కోరారు.

## గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగానికి ఇంటర్వ్యూలు

గార, సెప్టెంబర్ 20 (వార్త): ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లాలో నడుపుచున్న ఏ.పి.ఆర్.ఎస్(మహిళలు) వమరవల్లి విద్యాలయంలో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ఇంగ్లీష్ పోస్టుకు గెస్ట్ ఫ్యాకల్టీ ప్రాతిపదికన ఉపాధ్యాయ ఉద్యోగానికి మహిళా అభ్యర్థులకు మాత్రమే వాక్ ఇన్ ఇంటర్వ్యూ, డెమోస్ ద్వారా అభ్యర్థిని ఎంపిక నిర్వహిస్తామని ఏపీ ఆర్ ఎస్ విద్యాలయ సంస్థ ప్రిన్సిపాల్ వై.చిట్టితల్లి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు వారి యొక్క బయోడేటా, పి.జి. బిఈ.డి,టెట్ ఉత్తీర్ణతైన ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా పాఠశాలను సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌కు 38 లక్షలు ఆర్థిక సహాయం

### 1998 డిఎస్సీ ఉపాధ్యాయులు మంత్రికి అందజేత



కంచిలి, సెప్టెంబర్ 20, (వార్త): 1998 డిఎస్సి బ్యాచ్‌కి చెందిన ఉపాధ్యాయులు తమ ఒకరోజు వేతనాన్ని సీఎం రిలీఫ్ ఫండ్‌కు శుక్రవారం అందించారు. ఇటీవల వరదలతో ముంపునకు గురైన విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు 1998 ఉపాధ్యాయుల రాష్ట్ర సంఘం ద్వారా రూ.38,11,500/- అందించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాజపురం విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, స్థానిక శాసనసభ్యులు అశోక్ బాబు చేతుల మీద ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సహాయ నిధికి అందించాలని వారు పేర్కొన్నారు.

# రుణాల వసూళ్లలో రౌడీయిజం

పలాస, సెప్టెంబర్ 20 (వార్త): జిల్లా పలాసలోని శ్రీరాం ఫైనాన్స్ సంస్థ కస్టమర్లకు ఇచ్చే రుణాలు వసూళ్ల పర్వంలో రౌడీయిజం చేస్తూ ఖాతాదారులను బెంబేలెత్తిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ఇటీవల పలాసలోని బార్ రెస్టారెంట్‌లో కీలు తాతారావు అనే చెఫ్‌కు చుక్కలు చూపించారు. బేరాలు లేక ఇబ్బంది పడుతున్నానని, మూడు, నాలుగు రోజుల్లో వాయిదా సొమ్ము చెల్లిస్తానని ప్రాధేయపడినా కనికరం చూపకుండా కంఠంపై కత్తి పెట్టి బెదిరించారు. అంతటితో ఆగకుండా యమకింకరుల్లా ప్రవర్తించి కంఠం కోసేశారు. దినసరి కూలీలపై బజారు రౌడీల్లా ముప్పేట దాడి చేసిన రికవరీ ఏజెంట్లు యమభటులను తలపిస్తూ కస్టమర్ దేవుళ్ల పాలిట సింహం స్వప్నం అయ్యారు. శ్రీరాం ఫైనాన్స్ రికవరీ ఏజెంట్ల ముసుగులో దౌర్జన్యం చేస్తూ కస్టమర్లలను బెంబేలెత్తిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.. శ్రీరాం ఫైనాన్స్ కంపెనీ రికవరీ ఏజెంట్లు దౌర్జన్యాలు చేస్తున్నా ప్రశ్నించే వారే కరువవ్వడంతో తమ రౌడీ ఖడ్గానికి పదును పెడుతున్నారు. పీక కోసేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చినప్పటికీ రానివి కోకొల్లలు. రికవరీ ఏజెంట్లు కు గాడిన పెట్టి దిశ నిర్దేశం చేయ వలసిన మేనేజర్లు కొమ్ము కాస్తుండటంతో రికవరీ సిబ్బంది వీధి రౌడీల్లా చెలామణి అవుతూ ప్రశ్నించే వారిని చితక్కొతున్నారన్న విమర్శలు ఉన్నాయి.ఇందుకు పలాస బార్ లో చెఫ్ పై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడటం అత్యంత హేయమైన చర్యగా స్థానికులు, శ్రీరాం ఫైనాన్స్ కస్టమర్లు దుమ్మెత్తి పోస్తున్నారు. మేనేజర్ల ప్రోద్బలంతోనే రికవరీ ఏజెంట్లు దౌర్జన్యాలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా శ్రీరాం ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యం తమ సిబ్బంది దిశ నిర్దేశం చేయకపోతే శ్రీరాం ఫైనాన్స్ సంస్థలో లోన్లు వాడుతున్న సామాన్య, మధ్య తరగతి ప్రజలకు చుక్కలు చూపిస్తారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మరికొంతమంది ఫైనాన్స్ కంపెనీ రికవరీ ఏజెంట్లు పందుకొక్కుల్లా, వీధి రౌడీల్లా మారక ముందే పోలీసులు సమగ్రమైన దర్యాప్తు చేసి కస్టమర్లకు రక్షణ కల్పించాలని పలాస నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.

## వృద్ధాశ్రమానికి 20 వేలు ఆర్థిక సహాయం

కంచిలి, సెప్టెంబర్ 20, (వార్త): మండలంలోని మండపల్లి వద్ద సీతయ్య ఫౌండేషన్ వృద్ధాశ్రమానికి 20వేల ఆర్థిక సహకారాన్ని అందించారు. స్థానిక స్టేట్ బ్యాంక్ సమీపంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించి అన్నప్రసాద వితరణ చేపట్టడం ఈ కమిటీకి



ఆనవాయితీగా వస్తున్న అలవాటు. అయితే, ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమానికి భవన నిర్మాణం కొరకు తమ వంతు సహాయంగా ప్రసాద కార్యక్రమాన్ని ఈ ఏడాదికి వాయిదా వేస్తూ, ఫౌండేషన్కు 20000 ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందించారు. వినాయక ఉత్సవ కమిటీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని కంచిలి పట్టణంలోని ప్రముఖులంతా స్వాగతించారు. మంచి నిర్ణయం తీసుకున్నారంటూ కమిటీ ప్రతినిధి సునీల్ ను అభినందించారు.

# సూపర్ సిక్స్... సూపర్ ఫెయిల్

## ఎన్నికల హామీలు గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, సెప్టెంబర్ 20 (వార్త): ఎన్నికల నేపథ్యంలో కూటమి నేతలు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే గాలికి వదిలేసారని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. శుక్రవారం స్థానిక వైకాపా కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించిన ఆమె ఈ విధంగా అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే చరిత్ర చంద్రబాబు నాయుడుకు లేదని ఆమె అన్నారు. సూపర్ సిక్స్ అంటూ ఎన్నికలకు ముందు ప్రజలను ప్రలోభ పెట్టేందుకు హామీలను ప్రకటించి వంద రోజులు గడిచిన ఈ సూపర్ సిక్స్‌ను సూపర్ ఫెయిల్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం తాకట్టు పెట్టి రెడ్ బుక్ వ్యవస్థను రాష్ట్రంలో అమలు చేస్తూ అరాచకాలు సృష్టిస్తూ ప్రజలను ఈ కూటమి ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆమె ఎద్దేవా చేశారు. గడిచిన వందరోజుల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదని చంద్రబాబు నాయుడు ఫెయిల్యూర్ సీఎంగా నిలిచిపోయారన్నారు. వలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేసి కూటమి ప్రభుత్వం రాక్షస ఆనందం పొందుతుందన్నారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేవలం మాటలకే పరిమితమయ్యారన్నారు. ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి ఏం సాధించారని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని సైతం రాజకీయాలకు వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన మూడు నెలల్లో ఏ సంక్షేమ



పథకం అందించకుండా కాలాయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను మార్పుచేయడానికే తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని సైతం రాజకీయాలకు వాడుకున్నారన్నారు. దేవుడుతో ఆటలు ఆడుకోవద్దంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు హితవు పలికారు. స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలను ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మెళియాపుట్టి ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ, ఎల్.ఎన్.పేట ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, పాతపట్నం వైస్ ఎంపిపి సవిరిగాన ప్రదీప్, వైకాపా నాయకులు బొచ్చు నారాయ ణమూర్తి, పెనుమజ్జి విష్ణుమూర్తి, మీసాల రామక్రిష్ణ , బైపోతు ఉదయ్ కుమార్, చింతాడ సూర్యనారాయణ, ఏనుగుతల సూర్యం, మడ్డు తాతయ్య మాష్టారు, మాధవ పొల్లె, ప్రవీణ్, జానకమ్మ, మోహన్,రాము, వైకాపా శ్రేణులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు భవిత స్కూల్ చిన్నారులు విరాళం

శ్రీకాకుళం, సెప్టెంబర్ 20 (వార్త): రాష్ట్రంలో సంభవించిన వరదల వల్ల నష్టపోయిన ప్రజలను అదుకోవాలని ఆలోచనలతో భవిత స్కూల్ చిన్నారులు విరాళం సేకరించడం స్ఫూర్తి దాయకమని శాసనసభ్యులు కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం వరద బాధితుల సహాయార్థం భవిత స్కూల్ చిన్నారులు రూ.30 వేలు సేకరించిన విరాళాన్ని ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు



అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జు పి.రామ్మోహన్ నాయుడు, బిజెపి నాయకులు సూరపునాయుడు స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్.మరళీధరరావు,హెచ్.ఎం. కె.వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## మాకివలసలో నేత్ర పరీక్షలు

నరసన్నపేట, సెప్టెంబర్ 20, (వార్త): నేటి సమాజంలో ఫోన్ల వినియోగం ఎక్కువగా ఉంటుందని వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని నేత్ర శస్త్ర సహాయ నిపుణులు బాలగంగాధర్ రాజు సూచించారు. శుక్రవారం నరసన్నపేట మండలం మాకివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటి విడతలో 280 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించగా వీరిలో 22 మంది దృష్టిలోపంతో ఇబ్బందులు పడుతున్నట్లుగా గుర్తించామన్నారు. దీనికి ముఖ్య కారణం ఫోన్ల వాడకమే అని తెలిపారు.



## పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్

ఆమదాలవలస, సెప్టెంబర్ 20 (వార): రూ.5కే పేదవాడి ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్‌లు ప్రవేశపెట్టామని ఆమదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలో రైతుబజార్ వద్ద నూతనంగా ఆయన చేతుల మీదుగా అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని మేనిఫెస్టో లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్, బిజెపి నాయకులు సూరపునాయుడు,పురపాలక సంఘం మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్,మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చిన్న పల్లిపేట గ్రామంలో జంగిల్ క్లియరెన్స్

గార, సెప్టెంబర్ 20 (వార్త): గార మండలం, కళింగపట్నం పంచాయతీ, చిన్నపల్లిపేట గ్రామంలో గత కొంతకాలంగా పిచ్చి మొక్కల పొదలు రహదారికి అడ్డంగా ఉండడంతో విశ్రాంత ఉపాధ్యాయులు బీ.వీ.నారాయణరావు మాస్టర్ ఆధ్వర్యంలో గ్రామ యువత తమ సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో శుక్రవారం సుమారు రెండు గంటల కాలం శ్రమించి పిచ్చి మొక్కల పొదలను తొలగించారు. ఆ గ్రామ రహదారి నుంచి నగరాల పేట వెళ్లే వాహన చోదకులు, గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, చీకటి పడితే చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నాయని జంగిల్‌ను వారు క్లియర్ చేయడంతో ఆయా గ్రామ ప్రజలు యువతకు, విశ్రాంత ఉపాధ్యాయునకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు, వెంకటేష్, రాము, శ్రీను, అప్పారావు, రమణ, మన్మధరావు, లక్ష్మణరావు, గణేష్, శివ, రాజు, సురేష్, కోన రాము, పవన్ రమేష్ వర్మ, బాల మురళి పాల్గొని గ్రామానికి ఆదర్శంగా నిలిచారు.



## నరసన్నపేటలో వీధి కుక్కల స్వైర విహారం

నరసన్నపేట, సెప్టెంబర్ 20, (వార్త): నరసన్నపేట మేజర్ పంచాయతీలో ఇటీవల కాలంలో వీధి కుక్కల స్వైర విహారం ఎక్కువగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ ఏ వీధిలో చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తుందని వాపోతున్నారు. దీంతో స్థానికులు, విద్యార్థులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.



## మెడికల్ క్లెయిం చెక్కుల పంపిణీ

సారవకోట, సెప్టెంబర్ 20, (వార్త): సారవకోట మండలం గుమ్మపాడు గ్రామంలో శుక్రవారం నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి చేతులు మీదుగా ఉపాధి హామీ వేతనదారులకు మెడికల్ క్లెయిం చెక్కులు అందించారు. గుమ్మపాడు పంచాయతీకి చెందిన హనుమంతు సూర్యనారాయణ, పంచిరెడ్డి సన్యాసమ్మలకు ఉపాధి హామీ పనులు జరిగే సమయంలో గాయాలు కావడంతో వాళ్లకి ఈ చెక్కులు అందించినట్లు ఏపిఓ నారాయణరావు తెలిపారు.



## 'పౌష్టికాహారం తీసుకోవాల్సిందే'

నరసన్నపేట, సెప్టెంబర్ 20, (వార్త): రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలు ఎక్కువగా నమోదు అవుతున్నారని, వారంతా తప్పనిసరిగా పౌష్టికాహారం విధిగా తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణమ్మ తెలిపారు. శుక్రవారం నరసన్నపేట మండలం నడగాం అంగన్వాడీ కేంద్రం ప్రాంగణంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహార విలువలను ఆమె తెలియజేశారు. వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు లుకలాం రవి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా చూడాలన్నారు.



## నరసన్నపేటలో ఎయిడ్స్‌పై అవగాహన

నరసన్నపేట, సెప్టెంబర్ 20 (వార్త): నరసన్నపేట మండలం జమ్ము గ్రామంలో శుక్రవారం ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది చేపట్టారు. ప్రజలకు ఎయిడ్స్‌పైన అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులతో లైంగికంగా కలిసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.



## పిచ్చుకలు.. కనుమరుగు

### సెల్ టవర్ తరంగాలతో అంతరించి పోతున్న పిచ్చుకలు పర్యావరణానికి ముప్పు



పలాస, సెప్టెంబర్ 20 (వార్త): ఒకప్పుడు ఊర పిచ్చుకలు లేని ఊరు లేదంటే అతిశయోక్తి కాదు. గ్రామీణ ప్రాంతాల్లో ఏ వాడ చూసినా ఏ ఇంటి ముందు చూసినా గుంపులు గుంపులుగా ఊర పిచ్చుకలు దర్శనమిచ్చేవి. పిచ్చుకలు మానవులు ఒకే కుటుంబ సభ్యులుగా జీవనం సాగించేవి. మిగతా పక్షులకు భిన్నంగా ఊర పిచ్చుకల జీవితాలు మానవ జీవితాలతో పెన వేసుకున్నాయి. ఆహారం కోసం మానవులు పైనే ఆధారపడి ఉంటాయి. చిన్న చిన్న పురుగులు, దాన్యము గింజలు ఆహారంగా తీసుకొని ఊర పిచ్చుకలు జీవిస్తుంటాయి. పిచ్చుకలు వాటి రక్షణ కోసం గడ్డితో నిర్మించుకున్న అందమైన గూడును చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ప్రస్తుతం సెల్ టవర్ లో వచ్చే తరంగాల వలన పిచ్చుకలు అంతరించిపోతున్నాయి. పర్యావరణ కాలుష్యం పిచ్చుకలు ప్రాణాలు తీస్తున్నాయి. ఒకప్పుడు సందడి చేసే పిచ్చుకలు అంతరించుకపోవడం వాటి మరణం వలన పర్యావరణానికి పెనుముప్పుగా మారిందని పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మానవుడు కనిపెట్టిన సాంకేతిక పరిజ్ఞానం పిచ్చుకల మనుగడకు శాపంగా పరిణమించింది. సెల్ తరంగాలు రేడియేషన్ కారణంగా పిచ్చుకలు కనుమరుగవుతున్నాయి. పిచ్చుకులను పెంచి పర్యావరణాన్ని కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని పర్యావరణ పరిరక్షణ సంఘాలు కోరుతున్నాయి.





## పురపాలక సంఘం పరిధిలో పేరుకే సేంద్రియం..

ఆమదాలవలస, సెప్టెంబర్ 20 (వార్త): ఆమదాలవలస పురపాలక సంఘం పరిధిలో తడి, పొడి చెత్తలను సేకరించి సేంద్రియ ఎరువులు తయారు చేసే ప్రక్రియ నామమాత్రంగా కూడా జరగడం లేదు. సేంద్రియ ఎరువులు తయారు చేసేందుకు ప్రభుత్వం ఇంటింటా చెత్త సేకరణకు సైతం పన్ను విధించింది. అయితే పన్నులు వసూలు చేసినా సేంద్రియ ఎరువుల తయారీ విధానం నామమాత్రమైనా జరగలేదు. పురపాలక సంఘం పరిధిలో సేకరించిన తడి, పొడి చెత్తలను వేరు చేసి తాళ్లవలస డంపింగ్ యార్డుకు తరలించి, అక్కడ సెగ్రిగేషన్ ప్రక్రియ చేసిన తరువాత సేంద్రియ ఎరువులు తయారు చేయాలి. దీని వలన పారిశుద్ధ్యం మెరుగుపడడంతో పాటు, సేంద్రియ ఎరువులను విక్రయించడం ద్వారా పురపాలక సంఘానికి ఆదాయం పెరుగుతుంది. అయితే క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే.. ఆమదాలవలస పురపాలక సంఘంలో మాత్రం ఈ ప్రక్రియ పడకేసింది. సెగ్రిగేషన్ ప్రక్రియ కోసం సుమారు రూ.7 లక్షలతో కొనుగోలు చేసిన పల్వరైజర్ యంత్రం మరమ్మతులకు గురై మరుగున పడింది. అదే విధంగా డంపింగ్ యార్డులో నిర్మించిన షెడ్డులు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. కనీసం అక్కడ కాపలాదారుని కూడా నియమించకపోవడం మరింత దౌర్భాగ్యం.. ప్రస్తుతం ఈ ప్రాంతం గంజాయి, మద్యం, ఇతర మాదక ద్రవ్యాలు సేవించేవారికి, అసాంఘిక కార్యకలాపాలకూ అడ్డాగా మారింది. ఇదంతా తెలిసిన పురపాలక సంఘం అధికారులు మాత్రం పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని కోరుతున్నారు.







## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

వంగర, సెప్టెంబర్ 20 (వార్త): గురువులకే గురువు, ఉత్తమ ఉపాధ్యాయుడు ఎస్.జయకృష్ణని వంగర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఈయన్ని ఆ (వంగర)పాఠశాల హెచ్ఎం ఎం.రమణమ్మ సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అంతా దుశ్శాలువాతో సత్కరించారు. నిరు పేద కుటుంబంలో జన్మించిన జయకృష్ణ ఇంగ్లీష్ పట్ల మక్కువతో ఎపిఎస్ఈటీ అంతేకాకుండా పీజీ సీఈటిఈ (ఎఫ్లో) సెల్ట్ రై చేసి స్టేట్ రిసోర్స్ పర్సన్‌గా రాష్ట్రంలో వున్న ఇంగ్లీష్ టీచర్స్‌కి వివిధ రకాల శిక్షణలు (ట్రైనింగ్) లు ఇస్తూ రాష్ట్రంలో మంచి ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకున్నారు. 2022, 2023 సంవత్సరంలో ఈయన గైడెన్స్‌లో వారధి ఫౌండేషన్ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ పొందటమే కాకుండా రూ. 30,000లు, అంతే కాకుండా 36,000 రూపాయిలు క్యాష్ అవార్డు అందుకున్నారు. ఈయన 8వ తరగతి ఇంగ్లీష్ పాఠ్య పుస్తక రచయితగా లిప్ ఇంగ్లీష్ టీచర్స్ హ్యాండ్ బుక్ రచయితగా, స్పోకెన్ ఇంగ్లీషు నోడల్ ఆఫీసర్‌గా, లిప్ స్టేట్ అబ్జర్వర్‌గా కూడా పనిచేశారు. పాఠశాలలో పిల్లలకు ఇంగ్లీష్ లో మెలుకువులు నేర్పిస్తూ వివిధ రకాల పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తుంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రమణమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు ఈయన్ని కొనియాడారు. ఈ అవార్డు గ్రహీతతో తమ వంగర జెడ్పీ హెచ్ఎస్ స్కూలుకు మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చాయని పి.ప్రవీణ్ కుమార్, వై దుర్గారావు కొనియాడారు.



## రాష్ట్రాన్ని గాడిలో పెట్టేది చంద్రబాబే: బగ్గు

నరసన్నపేట, సెప్టెంబర్ 20 (వార్త): కూటమి ప్రభుత్వం 100 రోజులలో సాధించిన ప్రగతిపై "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట నియోజకవర్గం కోమర్తి గ్రామానికి ముఖ్య అతిథిలుగా నరసన్నపేట నియోజకవర్గ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి, నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి బలగ ప్రవీణ్ కుమాం పాల్గొన్నారు. శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ 100 రోజుల పాలనలో అందించిన సంక్షేమం గురించి వివరించారు. బలగ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థని బలోపేతం చేశారన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో గ్రామవికాసం వెల్లివిరియబోతుందన్నారు. అనంతరం సచివాలయం ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి యోగ హరి గారు కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, కొమర్తి, యారబాడు,లింగాలపాడు గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 'నాణ్యమైన విద్య బోధించండి'



జలుమూరు, సెప్టెంబర్ 20 (వార్త): జలుమూరు మండలంలోని కరవింజ ఎంపీపీ స్కూల్‌ను ఎంఈఓ మాధవరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యా బోధన ఎలా జరుగుతుందని విద్యార్థులను అడిగి ఆరా తీశారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు పట్టీని పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, రుచి, శుచికరమైన ఆహార పదార్థాలను వండి పెట్టాలన్నారు.

# అన్నకు జిల్లా పార్టీ బాధ్యతలు

### పార్టీకి దూరంగా తమ్ముడు
### వైఎస్ఆర్ పార్టీకు పాత నేతలే....
### కింది స్థాయిలో ఉత్తేజ ఉత్సాహం నిల్
### పార్టీకి ఉత్తేజంపై కీలక ఆదేశాలిచ్చిన వైసీపీ అధినేత జగన్

పలాస సెప్టెంబర్ 20, (వార్త): సిక్కోలు జిల్లా పార్టీకు కొత్త నాయకత్వాన్ని, వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్ ప్రకటించినా, అది కార్యకర్తలకు, రెండోస్థాయి నాయకులకు ఏమాత్రం ఉత్సాహం, ఉత్తేజం ఇవ్వలేదని గుస గుస ఉంది. జగన్ నిర్వహించిన సమావేశానికి, సీనియర్ నాయకులు ధర్మాన ప్రసాదరావు హాజరు కాకపోవడం ప్రస్తుతం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్,గా మారింది.పార్టీ భవిష్యత్తు పట్ల క్యాడర్లో ఈ పరిణామం వల్ల మరింత నిరాశ ఆవరించింది. తమ్ముడి సహకారం లేకుండా, దాసన్న జిల్లాలో పార్టీని ఎంతవరకు బలోపేతం చేయగలరన్నదే ప్రస్తుత ప్రశ్న. శ్రీకాకుళంలో టిడిపి కొత్త ముఖం పెట్టి, తనను ఊహించని మెజారిటీతో ఓడించడం ప్రసాదరావును డిప్రెషన్ కు గురిచేసినట్టు సమాచారం. నియోజకవర్గ ప్రజల తీర్పు అతన్ని తీవ్ర ఆవేదనకు గురి చేసిందని చెప్పక తప్పదు. ధర్మాన మౌనం వహించారన్న విమర్శలు ఉన్నాయి. పార్టీ అధినేతగా జగన్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాల వల్లనే, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ అనూహ్యంగా ఓడిపోయిందని చాలామంది నాయకులు అభిప్రాయం. ఈ ఓటమికి తానే బాధ్యుడనని జగన్ ప్రకటించి ఉంటే, సముచితంగా ఉండేదని సీనియర్ రాజకీయ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేసారు.. ఈ జిల్లాలో పార్టీ పరంగా జగన్ తీసుకున్న నిర్ణయాల వల్లనే, ఎక్కువ నష్టం జరిగినట్టు, అందుకు పెద్ద ఉదాహరణగా దువ్వాడ శ్రీనివాస్‌ను చూపిస్తున్నారు. కేవలం అచ్చం నాయుడుని బండబూతులు తిట్టాడనే ఒకే ఒక అర్హతతో, దువ్వాడను జగన్ ప్రోత్సహించినట్టు అనేక పరిణామాలు రుజువు చేస్తున్నాయి. 2019లో ఎంపీ టికెట్, ఓడిపోయిన తర్వాత ఎమ్మెల్సీ పదవి, 2024 ఎన్నికల్లో మళ్లీ టెక్కలి ఎమ్మెల్యే టికెట్ అతనికి ఇచ్చి, జిల్లా నాయకుల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఏకపక్షంగా జగన్ నిర్ణయాలు తీసుకొని పెద్ద తప్పు చేశారని తాజాగా, దువ్వాడ వ్యవహారం రుజువు చేసింది. రాజకీయంగా విఫలమై, గతంగా ప్రతిష్టను దిగజార్చుకొని, పార్టీ పరువు కూడా దిగజార్చిన శ్రీనివాస్ ను చంకకు ఎక్కించుకొని జగన్ దిద్దుకోలేని తప్పు చేశారని చాలామంది విమర్శిస్తున్నారు. అనర్హులకు అందలమెక్కిస్తే, ఏ పార్టీకైనా ఇదే గతి తప్పదని వ్యాఖ్యానిస్తున్నారు. గడచిన ఎన్నికల్లో దువ్వాడ మామ వర్గం బహిరంగంగా అచ్చం నాయుడును బలపరిచిందన్న ఆరోపణలు ఉన్నాయి. పార్టీలో తనకు తగిన గౌరవం లేదని, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కృపారాణి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పలాస లో శ్రీనివాస్ సోదరులు టిడిపి తీర్థం పుచ్చుకొని, డాక్టర్ అప్పలరాజు ఓటమిలో భాగం పంచుకున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ అధికారానికి వచ్చిన తర్వాత, తనకు తగిన గౌరవాన్ని ఇవ్వలేదని ఆవేదన సీనియర్ నాయకులు ప్రసాదరావుకు కూడా ఉంది. మూడేళ్ల పాటు ఆయన స్తబ్దంగా ఉండటం, ఆ తర్వాత మంత్రి పదవి ఇచ్చినా, మిగిలిన మంత్రుల మాదిరిగానే, ఆయన అధికారాలను కూడా సీఎం ఆఫీస్ హైజాక్ చేయడం ఆయనను ఆవేదనకు గురిచేసింది. కనీసం ఆర్డీవో బదిలీ కూడా ఆయన చేతుల్లో లేని పరిస్థితి. రెండో మంత్రివర్గంలో కృష్ణ దాస్‌ను తప్పించి, డాక్టర్ అప్పలరాజును రెండోసారి కొనసాగించారు. ఇది ఒక రకంగా కృష్ణ దాస్ ను అవమానించడమే అని కార్యకర్తలు, అభిమానులు రాజ పరిశీలకులు బహిరంగా విమర్శలు చేస్తున్నారు. ఓడిపోయిన అభ్యర్థులు సమీక్ష చేసుకోలేదు. జిల్లా అధ్యక్షుడిగా దాసన్న కూడా, జిల్లాస్థాయిలో సమీక్ష సమావేశం జరపలేదు. ఎన్నికల ముందు, ఎచ్చెర్ల, పాతపట్నం, అమదాలవలస, నరసన్నపేట నియోజక వర్గాల్లో అసమ్మతులను అణచివేయడానికే ప్రయత్నించారు తప్ప, చక్కదిద్దే చర్యలు తీసుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల వ్యూహంలో కూడా ఈ జిల్లా నాయకుల ను భాగస్వాములను చేయలేదు. ఇచ్ఛాపురంలో జడ్పీ చైర్ పర్సన్ కే ఎమ్మెల్యే టికెట్ కూడా ఇవ్వడం, చాలామందికి ఇష్టం లేదు. తాను ఎవరైనా నిర్ణయిస్తే వారు గెలుస్తారని జగన్ నియంతృత్వ పోకడలతో నిర్ణయాలు తీసుకున్నారని చాలామంది అభిప్రాయాలు వెల్లడి చేస్తున్నారు. ఇప్పుడు ఇచ్ఛా పురం నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చింపిన విస్తరాకుల ఉందిని చెప్పక తప్పదు. దాసన్నకు మరోసారి జిల్లా అధ్యక్ష కిరీటం పెట్టినా, ఏదో మార్పు వస్తుందని ఎవరు ఊహించడం లేదు. ప్రత్యేకంగా ఈసారి, ప్రసాద్ రావు పాత్ర లేకుండా ఆయన ఎంతవరకు పార్టీని బలోపేతం చేయగలరని చాలామంది అనుమానిస్తున్నారు. పార్లమెంట్ పరిశీలకులుగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంను నియమించి కాలింగులకు తమ పార్టీ ప్రాధాన్యత తగ్గించలేదని సందేశం ఇవ్వడంతప్ప, ఆయన కూడా పార్లమెంట్ నియోజక వర్గంలో పార్టీని కొత్త మలుపు తిప్పే స్థితిలో లేరని పలువురు అభిప్రాయం.

# 24న మంచినీళ్లపేటలో మంచి సర్కార్

పలాస, సెప్టెంబర్ 20 (వార్త): మంచినీళ్లపేటలో మంచి కూటమి సర్కార్ కార్యక్రమం ఈ నెల 24న నిర్వహిస్తున్నట్టు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. ఈ మేరకు పలాసలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. పలాస నియోజకవర్గం, వజ్రపుకొత్తూరు మండలంలోని మంచినీళ్లపేట గ్రామంలో ఈ నెల 24న నిర్వహించనున్న 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమానికి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపురామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర వ్యవసాయ, మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులు హాజరుకానున్నారని ఎమ్మెల్యే గౌతు శిరీష వెల్లడించ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తయిన నేపథ్యంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టి... వారి బతుకులను ఛిద్రం చేసిందని గుర్తుచేశారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోందని కొనియాడారు. సీఎం చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతా పరంగా అమలు చేస్తూ వస్తున్నారని తెలిపారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ



బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పిరికట్ల విఠల్‌రావు, టీడీపీ నాయకులు కోట్ని దుర్గాప్రసాద్, సూరాడ మోహనరావు, గొరకల వసంతస్వామి, పుచ్చ ఈశ్వరరావు, కర్ని రమణ, గోవిందు పాపారావు, కణితి సురేష్‌కుమార్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# అన్న కాంటీన్ ప్రారంభం



ఆమదాలవలస, సెప్టెంబర్ 20 (వార్త): స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే రవికుమార్ శుక్రవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం స్థానికులతో కొద్దిసేపు మాట్లాడారు. క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం అక్కడే మహిళలకు స్వయంగా వడ్డించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 100 రోజుల పాలనలో చేయాల్సినంత చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వమని, పేదలకు కడుపునిండా భోజనం పెట్టే ఉద్దేశ్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. వైకాపా ప్రభుత్వంలో అన్న క్యాంటీన్‌ను మూసివేసి పేదల కడుపు కొట్టారని మండిపడ్డారు. అప్పటి తెలుగుదేశం హయాంలో 2014 నుండి 2019 వరకు రాష్ట్రవ్యాప్తంగా 200కు పైగా అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చేసి పేదల కడుపు నింపిన ఘనత టిడిపిదేనని అన్నారు. అనంతరం అన్న క్యాంటీన్లో టిఫిన్ వడ్డించి, ప్రజలతో కలిసి టిఫిన్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ సూరపునాయుడు, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనెపు రామకృష్ణ నాయ్డు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పార్టీ సీనియర్ నాయకులు



తమ్మినేని విద్యాసాగర్, సంపదరావు మురళీధర్, మండల మాజీ ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు నూక రాజు, జిల్లా కార్యదర్శి సనపల డిల్లేశ్వరరావు, తమ్మినేని అమర్నాథ్, ఎండ అప్పలనాయుడు, గోండు రమణమూర్తి, ఎన్ని శ్రీదేవి, బోయిన సునతీ, కంచరాన లోకేశ్వరరావు, గుజ్జల లక్ష్మణరావు, నేతింటి జోతీశ్వరరావు, గొండు రవికుమార్, కిల్లి సిద్దార్థ, నందివాడ గోవిందరావు, కిల్లి లక్ష్మీగోవిందరావు, పైడి మురళీమోహన్, కూన అంజనేయులు, గురుగుబెల్లి నాగేశ్వరరావు, అన్న క్యాంటీన్ కాంట్రాక్టర్ బాడాన హరికృష్ణ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్ పక్కన గుర్తు తెలియని మృతదేహం



కంచిలి, సెప్టెంబర్ 20 (వార్త): సోంపేట రైల్వే స్టేషన్ (కంచిలి) సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు ప్రమాదంలో మృతి చెందినట్లు జీఆర్పి హెడ్ కానిస్టేబుల్ హరినాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతుని వయస్సు సుమా రుగా 50 నుండి 55 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. మృతదేహాన్ని ఎవరైనా గుర్తించినట్లయితే 9440 627567ను సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎంఆర్సీని విజిట్ చేసిన సమగ్ర శిక్ష ఏఎంవో



నరసన్నపేట, సెప్టెంబర్ 20 (వార్త): నరసన్నపేట మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రాన్ని శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు సమగ్ర శిక్ష ఏఎంవో సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఈ మండలంలో యుడైస్ ప్లస్ పాఠశాలలన్నీ పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలి నాయుడు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సీఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈదులవలసలో స్వచ్ఛతా హీ సేవా




పోలాకి, సెప్టెంబర్ 20 (వార్త): పోలాకి మండలం ఈదులువలస గ్రామంలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి బోర ధనలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. అలాగే పంచాయతీలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు బొమ్మాలి బలరాం, అంబటి రమణయ్య, చల్ల బుజ్జి, దుర్రు లచ్చయ్య పాల్గొన్నారు.

## 'వరిలో యూరియా వాడకాన్ని తగ్గించాలి'



సారవకోట, సెప్టెంబర్ 20 (వార్త): వరి పంటలో యూరియా వాడకాన్ని తగ్గించాలని వ్యవసాయ అధికారి వెంకటరావు సూచించారు. శుక్రవారం మండలంలోని వడ్డీనవలస సమీపంలో ఇప్పిలి రామ్మోహనరావు వరి పంట పొలంలో పొలంబడి నిర్వహించారు. వరిలో యూరియా అధికంగా వాడితే చిన్న గాలులకు పడిపోయే ప్రమాదం ఉందన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించారు.

## నరసన్నపేట నుంచి విజయవాడకు నిత్యవసరాలు పంపిణీ



నరసన్నపేట, సెప్టెంబర్ 20 (వార్త): నరసన్నపేట మండలం సత్యవరం గ్రామానికి చెందిన గ్రామస్థులు, వేద పండితులు మావుడూరి జగదీష్ ఆధ్వర్యంలో ఇటీవల చీరలు, దుస్తులు సేకరించారు. సుమారు 3000 మందికి దుస్తులు అందించేందుకు సిద్ధం చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం విజయవాడలో వీటిని బాధిత కుటుంబాలకు సత్యవరం గ్రామ యువకులు వాటిని పంపిణీ చేశారు.

## సత్తా సాటిన నరసన్నపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

నరసన్నపేట ,సెప్టెంబర్ 20 (వార్త): ఈనెల 18,19వ తేదీలలో జరిగిన మండల గ్రిగ్స్ పోటీలలో నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీనియర్ బాలుర విభాగం వాలీబాల్ క్రీడలో ప్రథమస్థానం, కబడ్డీలో ద్వితీయస్థానం సాధించారని హెచ్ఎం వెంకటరావు శుక్రవారం తెలిపారు. అలాగే సీనియర్ బాలికల విభాగంలో వాలీబాల్, కబడ్డీలో ప్రథమ స్థానం సాధించా రన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శుక్రవారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు అభినందించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

నరసన్నపేట, సెప్టెంబర్ 20 (వార్త): నరసన్నపేట మండలం కోమర్తి గ్రామంలో శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరై మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. అప్పుడే మనకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.



## శిథిలావస్థకు చేరిన మంచి నీళ్ల ట్యాంకు



గార, సెప్టెంబర్ 20 (వార్త): గార మండలం, కళింగపట్నం పంచాయతీ, చిన్నపల్లిపేట, రాధాకృష్ణపేటలకు నాణ్యమైన నీటిని రెండు గ్రామాలకు అందించుటకు 2004లో అప్పటి ప్రభుత్వం ప్రజల ఉపయోగార్థం మంచి నీటి ట్యాంకును ఏర్పాటు చేయడం జరిగింది. భాగంగా వాటర్ ట్యాంకు సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పై కప్పు, నిచ్చెన తుప్పుపట్టి, శిథిలావస్థ దశకు చేరిందని, అందులో నీరు పక్షులతో, పాములతో నీరు కలుషితం అవుతున్నదని, కనీసం క్లోరినేషన్ వేయడానికి కూడా అవకాశం లేదని ఈ గ్రామాల ప్రజలు వాపోతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి నీటిని పరిశుభ్రంగా అందించాలని చిన్న పల్లిపేట, రాధాకృష్ణ పేట గ్రామ ప్రజలు, యువత కోరుతున్నారు.

## జలుమూరులో స్వచ్ఛ భారత్‌పై అవగాహన

జలుమూరు, సెప్టెంబర్ 20 (వార్త): గ్రామాలు స్వచ్ఛతతో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయవలసిన అవసరం ఉంటుందని ప్రధానోపాధ్యాయులు




ఇప్పిలి వేణుగోపాలరావు తెలిపారు. శుక్రవారం జలుమూరు మండల కేంద్రంలోని స్థానిక బాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి గ్రామాలు పరిశుభ్రతతో ఉన్ననాడు చక్కటి వాతావరణంతోపాటు సంపూర్ణ ఆరోగ్యం ప్రతి ఒక్కరికి కలుగుతుందని వివరించారు.

## పోలాకిలో స్వచ్ఛత హీ సేవ ర్యాలీ

పోలాకి, సెప్టెంబర్ 20 (వార్త): స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను విజయవంతం చేయాలని మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు కరుకోలా రమేశ్ బాబు తెలిపారు. శుక్రవారం పోలాకి మండలం కోడూరు




పంచాయతీలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

## రాజారాంపురంలో డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన



పోలాకి, సెప్టెంబర్ 20 (వార్త): పోలాకి మండలం రాజారాంపురం మత్స్యకార గ్రామంలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని మాజీ ఎంపీటీసీ మైలపల్లి త్రినాధరావు తెలిపారు. శుక్రవారం స్థానిక టీడీపీ నాయకులు నల్లాన వెంకునాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులలో భాగంగా రూ.ఐదు లక్షలతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ నిధులతో డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## చీడిపూడి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమం

సారవకోట, సెప్టెంబర్ 20 (వార్త): సారవకోట మండలం చీడిపూడి గ్రామంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామ సచివాలయ సిబ్బందికి, గ్రామస్థులు కూడా సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు పాల్గొని కూటమి ప్రభుత్వం ఈ వంద రోజుల పాలనకు ప్రజలు హర్షిస్తున్నారు అన్నారు.



# కూటమి ప్రభుత్వం.. మంచి ప్రభుత్వం

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 20 (వార్త) : కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి కావడంతో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆదేశాలు మేరకు "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమాన్ని మండలంలో టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి స్టిక్కర్లు అంటించి కరపత్రాలు పంపిణీ చేశారు. మండల కేంద్రం సంతబొమ్మాళి లో టీడీపీ నాయకులు అధికారులు ఇంటింటికి తిరిగి స్టిక్కర్‌లు అంటించారు. అలాగే నౌపడ లో సుగ్గు లతా దేవి ఆధ్వర్యంలో, కాశీపురంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి ఎల్ ఎల్ నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు వివరించారు. సంతబొమ్మాళిలో టీడీపీ శ్రేణులు కుచెట్టి కాంతారావు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం చేసిన మంచి కార్యక్రమం లు వివరించారు. ఈ విదంగా మండలంలో వంద రోజులలో కూటమి ప్రజలు మంచి పనులు చేసి మంచి ప్రభుత్వం అనిపించు కుందన్నారు. ఈ



కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, టీడీపీ నాయకులు రెడ్డి అప్పన్న, మెండ అప్పారావు, అల్లు రమేష్ కుమార్, చల్ల జగ్గారావు, పప్పు కృష్ణరావు కుచెట్టి భాను ప్రకాష్, పలువురు గ్రామ పంచాయతీ టీడీపీ ముఖ్యనేతలు,సచివాలయ సిబ్బంది, ప్రజానీకం పాల్గొన్నారు.

# మాయమాటలతో మోసం చేశారు

## ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



మెలియపుట్టి సెప్టెంబర్ 20 (వార్త): గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో చెప్పిన మాటలకు చేసిన పనులకు పొంతన లేకుండా మాయమాటలతో ప్రజలకు మోసం చేశారని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా పాతపట్నం నియోజవర్గం మెలియాపుట్టి మండలం చాపర గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందొంచగలిగే సామర్థ్యం, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారన్నారు. ఇంటింటికి వెళ్లి వంద రోజులలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాల పంపిణీ, స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చేదిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. దీంట్లో భాగంగానే మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టుల



భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తుందని, అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేయడం జరిగిందన్నారు. పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి 4 వేలు ఇవ్వడం జరుగు తుందన్నారు. రాష్ట్రంలో 65.18 లక్షల మందికి 4,408 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు 1452 కోట్లు ఇచ్చి పంచాయతీలో గ్రామాభివృద్ధికి, పరిశుభ్రతకు చేయూతనిచ్చేమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ప్రత్యేక అధికారి లింగాల వెంకట మధుబాబు, ఎంపీడీవో చంద్రకుమారి, తహసిల్దార్ హనుమంతరావు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో కలమట

కొత్తూరు, సెప్టెంబరు 20 (వార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పాతపట్నం మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులతో, స్థానిక నాయకులతో కలసి కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ తెదేపా అధ్యక్షులు, పాతపట్నం మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడినప్పటికీ ప్రజా సంక్షేమంలో ప్రజల వెంటే ఉన్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని వంద రోజుల్లో పెంచిన పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను నిర్వహించగలిగిన ఏకైక ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా తోడుగా నిలబడాలని ముఖ్యమంత్రికి ప్రజలందరికి ఆశీస్సులు ఉండాలని



కోరుకుంటున్నాను అని ఈ సందర్భంగా తెలియజేసారు.

# 100 రోజుల్లో ఎంతో మంచి పాలన

మందస, సెప్టెంబరు 20 (వార్త): కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయ్యిందని, మంచి పాలన అందించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, పట్టణ అధ్యక్షుడు గార కృష్ణారావు అన్నారు. మేజరు పంచాయతీ మందసలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందరోజుల్లో ప్రజలు పొందిన పథకాలను వివరించారు. కూటమి ప్రభుత్వంతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు మెట్ట మహేశ్, కొర్నాన నాగేశ్, బూరగాపు శంకరరావు, దేవరశెట్టి మార్కండేయులు, దేబాసిస్పండా,



బర్ల హరికృష్ణ, జగ్గాబెహరా, శ్యామల సుశీల, పంచాయతీ ఈఓ బమ్మిడి నవీన్కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పంట పొలాలలో పక్షుల తాకిడి నివారణకు చర్యలు

నరసన్నపేట, సెప్టెంబర్ 20 (వార్త): వరి పంటల పొలాలపై పక్షుల తాకిడి నివారించేందుకు తగిన చర్యలు చేపట్టాలని మాస్టర్ ట్రైనర్ రమణ తెలిపారు. శుక్రవారం గాతల వలస పంచాయితీలో ప్రకృతి వ్యవసాయం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పక్షులు తాకిడి ఎక్కువగా ఉంటుందని దీనిని నివారించేందుకు పసుపు రంగుతో ఉన్న బోర్డులను ఆయా పంట పొలాలలో ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో 20 మంది ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.



# ప్రహరాజపాలెంలో ఇది మంచి ప్రభుత్వం

పాతపట్నం, సెప్టెంబర్ 20, (వార్త): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు శుక్రవారం పాతపట్నం మండలం కోదూరు పంచాయితీని ప్రహరాజపాలెం గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని" నిర్వహించారు. అధికారులు, కూటమి నేతలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వందరోజుల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు లింగుమహంతి శ్రీదేవి, రావాడ కృష్ణ, జాడ తులసి, బలవంతు రామారావు, సచివాలయం ఉద్యోగులు ఇందిర, స్వరూప, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



## 'మార్కెట్ రోడ్డు విస్తరణ చేయండి'



నరసన్నపేట, సెప్టెంబర్ 20 (వార్త): శ్రీకాకుళం నియోజకవర్గ కేంద్రం నరసన్నపేట మార్కెట్ రోడ్డు విస్తరణ చేస్తే ప్రజలు ఇబ్బందులు తొలగిపోతాయని పలువురు కోరారు. ఇక్కడ వ్యాపారం కోసం వచ్చిన ప్రజలు ప్రతిక్షణం మార్కెట్ నుండి బయటకు రావడానికి ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.

## కూన కాంతమ్మ కుటుంబ సభ్యులకు పరామర్శ

జలుమూరు, సెప్టెంబర్ 20 (వార్త): జలుమూరు మండలం యర్రన్నపేట గ్రామంలో ఇటివల అనారోగ్యంతో మరణించిన కూన కాంతమ్మ కుటుంబసభ్యులు జనసైనికుడు కూన లక్ష్మణరావును నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి బలగ ప్రవీణ్ కుమార్ పరామర్శించారు. వీరితో పాటుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, టీడీపీ నాయకులు తిరుపతి రావు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి యోగ హరి, యర్రన్న పేట గ్రామ జనసైనికులు ఢిల్లీ, తిరుపతి రావు,భాస్కర్ రావు, ఈశ్వర్ రావు,చంటి, మణికంఠ, నవీన్, రమేష్, రాము, శంకర్ , సూర్య,వెంకీ, నగేష్, హేమంత్ మరియు గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.



## ఫిర్యాదురాలితో మాట్లాడిన ఎస్పీ: చర్యలకు ఆదేశం



నరసన్నపేట, సెప్టెంబరు 20 (వార్త): నరసన్నపేట పోలీస్ ఠాణాను జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర్ రెడ్డి శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సిబ్బందితో మాట్లాడి.. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిరిగి వెళ్తున్న ఆయన అక్కడే ఉన్న ఓ మహిళ వద్ద ఆగి ఎందుకు వచ్చారో అడిగి తెలుసుకున్నారు. సమస్య ను సానుకూలంగా విని సీఐ శ్రీనివాసరావుకు, ఎస్సై దుర్గాప్రసాద్‌కు కేసు విషయమై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



పాతపట్నం, సెప్టెంబర్ 20, (వార్త): స్థానిక మహేంద్ర జూనియర్ కళాశాలలో శుక్రవారం గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు వలన కలుగు అనార్ధాలు గూర్చి పాతపట్నం ఎస్ఐ బి.లావణ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ కెరీర్‌పై దృష్టి సారించాలన్నారు. మద్యం, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల బారిన పడితే ఆరోగ్యం, కెరీర్ పోతుందన్నారు. మాదకద్రవ్యాలతో పట్టుబడితే విధించే శిక్షలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మెట్ట ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మందసలో ఎంఎల్ఎ శిరీషా పర్యటన

మందస, సెప్టెంబరు 20 (వార్త): మందస మండలంలో ఈ నెల 21 ఎంఎల్ఎ గౌతు శిరీషా పర్యటించనున్నారని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోదన తెలిపారు. ఉదయం 11 గంటలకు బుడారిసింగి పంచాయతీలోని పాతకోట, బుడారిసింగి గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి, కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన, సంక్షేమం వివరిస్తారన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వీరగున్నమ్మపురంలో గల కేబీబీవీ పాఠశాలలో ఎన్టీఓఎస్ నిర్వహిస్తున్న విద్యార్థినిలతో అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. కార్యక్రమాలను ఎన్డీఓ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

## 11వ వార్డులో పోషణ మహొత్సవాలు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 20, (వార్త): మున్సిపాలిటీ పరిది 11వ వార్డు కష్పుజాలరి1, మహంతి వీధి,తురకవీధి. కష్పుజాలరి వీధిలలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు వుండే ఆహార పదార్ధాలు గూర్చి, ఆకుకూరలు, చిరుధాన్యాల గూర్చి వివరించారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ ఆసి లీలా రాణి, జనసేన నాయకుడు కలియ గౌడో, సూపర్వైజర్‌లు సుజాత, నీలవేణి, పుష్పలత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరపాడులో 'మీకు తెలుసా'

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 20, (వార్త): రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు




నియంత్రణ సంస్థ సూచనలు అనుసరించి జిల్లా , వై.సి.బి. స్వచ్చంద సేవ సంస్థ మరియు ప్రెవేన్షన్ యూనిట్ ట్రూకెర్స్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో మీకు తెలుసా అహగహన కార్యక్రమం నిర్వహించారు. హర్యాన్ డాబా హొటల్, రెడ్డిక కరపాడు లో లారి డ్రైవర్స్, హెల్పర్స్, ట్రకెర్స్ తో నిర్వహించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ పి.దేవేంద్రరెడ్డి కండోమ్ బాక్స్ మరియు పోస్టర్స్ ను ఆవిష్కరణ చేశారు.,ఎం. మాధవరావు, ఐసీటీసీ కౌన్సిలర్ బి. రాజశాఖర్, జయలక్ష్మి, రవికుమార్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మధర్ థెరిస్సా స్కూల్ విద్యార్థులు..



పలాస, సెప్టెంబర్ 20, (వార్త): విజయవాడ వరద బాధితుల సహాయం కొరకు మధర్ థెరిస్సా స్కూల్ విద్యార్థులు లక్ష రూపాయలు సేకరించి సీఎం రిలీఫ్ ఫండ్‌కి చెక్కు విరాళంగా ఎమ్మెల్యే గౌతు శిరిషకి మధర్ థెరిస్సా స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ వజ్జభవని ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది రూప ప్రసాద్, జోగారావు పాల్గొన్నారు.

## మద్యంతో పట్టుబడిన వ్యక్తి అరెస్టు



పాతపట్నం, సెప్టెంబరు 20 (వార్త): పాతపట్నం మండలం కొరసవాడ గ్రామానికి చెందిన వ్యక్తి నుంచి 16560/- విలువ గల 93 మద్యం బాటిళ్లు అక్రమంగా తీసుకు వెళ్తుండగా పాతపట్నం యస్ఐ బి.లావణ్య, పోలీస్ సిబ్బంది పట్టుకున్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి పాతపట్నం కోర్టులో ప్రవేశ పెట్టగా, కోర్టు అతనికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు మీడియాకి సమాచారం అందజేశారు.

## హరిపురంలో ఎన్ఎంఎస్ సమావేశం

మందస, సెప్టెంబరు 20 (వార్త): మండలంలోని హరిపురంలో గల మార్పు గ్రంథాలయంలో మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం (ఎన్ఎంఎస్) సమావేశం శుక్రవారం జరిగింది. నాలుగు మండలాల పరిధిలో గల కార్యకర్తలు పాల్గొన్న ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ మూఢ నమ్మకాల నిర్మూలనకు కృషి చే స్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ కార్యకర్త నల్ల హడ్డి, ఎన్.కరుణాకర్, ఎం.జగన్మోహనరావు, బి.దుర్యోధన, టి.కాళిదాసు, కె.తేజేశ్వరరావు, డి.ఈశ్వరరావు, కె.క్రాంతి, కె.ఉమాపతి, డి.నారాయణరావు, ఎం.కోదండరావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థులు

మందస, సెప్టెంబరు 20 (వార్త): మందస మండలంలోని పొత్తంగి-సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో చెస్, వాలీబాల్ పోటీల్లో జిల్లాస్థాయిలో పాల్గొనడానికి రమేష్బిహరా, జ్యోత్స్న ఎంపికయ్యారు. వీరు నియోజవర్గస్థాయిలో విజయం సాధించి, జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు నగిరి తారకేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు బి. బాబురావులతో పాటు ఉపాధ్యాయులు ఆయా జట్లను అభినందించారు.



## భవిత కేంద్రాన్ని సందర్శించిన అధికారి



గార, సెప్టెంబర్ 20 (వార్త): గార మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని సహిత విద్య సహాయ సమన్వయకర్త ఉమాదేవి సందర్శించి దివ్యాంగ పిల్లల విద్యా నైపుణ్యాన్ని పరిశీలించారు. భాగంగా ట్యాబ్ ద్వారా ఐఇఆర్టీల బోధనపై సంతృప్తి వ్యక్తం చేసి డిజిటల్ ఎడ్యుకేషన్లో భాగంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత కేంద్రాల్లో ట్యాబ్స్ ఐ ఈ ఆర్ టి విద్య ద్వారా చదువును అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకలో ఏఆర్కే



బూర్జ, సెప్టెంబర్ 20 (వార్త): విశ్వకర్మ జయంతి సందర్భంగా మండలంలోని లాభాం గ్రామంలో ఏర్పాటు చేసిన విశ్వకర్మను తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనెపు రామకృష్ణ నాయుడు దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సృష్టిని సృష్టించింది బ్రహ్మదేవుడు అయితే ఈ విశ్వానికి సృష్టికర్త విశ్వకర్మ అని అన్నారు. విశ్వకర్మకు వారసులుగా విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించి హిందువుల సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించడంలో తనదైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కార్యకర్తలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు వాసుదేవ ఆలయంలో వైఎస్సార్సీపీ ప్రత్యేక పూజలు

మందస, సెప్టెంబరు 20 (వార్త): మందస పట్టణంలోని శ్రీవాసుదేవపెరుమాళ్ ఆలయంలో ఈ నెల 21న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు చెప్పారు. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు ఆలయంలో పూజలు నిర్వహించి, అనంతరం సమావేశం నిర్వహిస్తారన్నారు. కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, సర్పంచ్, ఎంపీటీసీ, పార్టీ కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

## పద్మాపురంలో ఎస్టీ కమ్యూనిటీ కార్మికులకు శిక్షణ

మందస, సెప్టెంబరు 20 (వార్త): మందస మండలంలోని బుడారిసింగి పంచాయతీలో గల పద్మాపురం గ్రామంలోని ఎస్టీ కమ్యూనిటీ కార్మికులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నాక్సా సహకారంతో జరిగింది. విశాఖపట్నానికి చెందిన ఎంపీఈడీఏ సబ్-రీజనల్ డివిజన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్లోని రిజర్వాయర్ ఫిషరీస్లో నిమగ్నమైన ఎస్టీ కార్మికుల ఉపాధికై ఈ శిక్షణను నిర్వహించారు. రిజర్వాయర్ ఫిషరీస్ బయో సెక్యూరిటీ, వ్యక్తిగత పరిశు





భ్రతపై ఆక్వా సైంటిస్ట్ డాక్టర్ బాలకృష్ణ వివరించారు. అనంతరం గిరిజనులకు కిట్లను పంపిణీ చేశారు. బుడారిసింగి సర్పంచ్ సురేష్కుమార్ పాణిగ్రాహి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సీర లోకనాథం, ఎంపీఈడీఏ-నక్సా ఎస్సీఓ ఎస్.బాలాజీ, ఫీల్డ్ మేనేజరు పి.సునీల్కుమార్, ఎఫ్టీఓ పి.సాయికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి లయన్స్క్లబ్ వితరణ

పలాస, సెప్టెంబర్ 20 (వార్త): విజయవాడలోని వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి పలు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార వర్గాలు విరాళాలందిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలాస కాశీబుగ్గకు చెందిన లయన్స్క్లబ్ సభ్యులు రూ.80 వేలను సీఎంఆర్ఎఫ్కు అందజేయాలని కోరుతూ పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు చెక్కును అందజేశారు. బాధితులను ఆదుకునేందుకు తమవంతుగా సాయపడాలని తమ సంఘం నిర్ణయించుకుని ఈ మొత్తాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హెచ్.వై.దొర, సభ్యులు తమ్మినాన మాధవరావు, కొర్రాయి బాలకృష్ణ, వజ్జ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆమదాలవలసలో అపారిశుధ్యం





ఆమదాలవలస, సెప్టెంబర్ 20 (వార్త): ఆమదాలవలస పట్టణంలో ప్రధాన రహదారికి ఇరువైపులా పురపాలక సంఘం అధికారులు పారిశుధ్య పనులు ప్రారంభించారు. కానీ దీని వలన పట్టణ ప్రజలు నరకం చూస్తున్నారు. ప్రధాన మురుగు కాలువల్లో తీసిన వ్యర్థ్యాలను గత నాలుగు రోజులుగా రహదారిపైనే భారీగా వేసి వదిలేశారు. దీంతో ప్రజలు నరక యాతన పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దుకాణాలు సైతం మూసుకొని వ్యాపారస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని వారంతా కోరుతున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 20 (వార్త): అక్రమంగా తరలిస్తున్న నాటుసారాను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఇచ్ఛాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ ఎం.విజయలక్ష్మి తెలిపారు. కవిటి మండలం, జాడుపూడి జాతీయ రహదారి అండర్ పాస్ బ్రిడ్జి క్రింద, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసులు జరిపిన సోదాల్లో ఇచ్ఛాపురం మండలం, కేదారిపురానికి చెందిన సుక్క.యోగేష్ ఏపీ30 డబ్ల్యు 9795 టాటా మ్యాజిక్ వాహనంలో తరలిస్తున్న 240లీటర్ల నాటుసారా(1200నాటుసారా ప్యాకెట్లు)ను పట్టుకున్నట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఈ సోదాల్లో ఎస్ఐ కే.అనిల్ కుమార్, కే.వైకుంఠరావు, టి.నాగేంద్ర, జి.రమణమూర్తి, జే.శ్రీను, జి.రాంమూర్తి, గుణాకర్ పాల్గొన్నారు.



## ప్రభుత్వం కార్యక్రమాలపై ప్రచారం

వంగర, సెప్టెంబర్ 20 (వార్త): కూటమి ప్రభుత్వం100రోజుల పాలనలో ఇది మంచి ప్రభుత్వం, కార్యక్రమ నిర్వహణ జరిపించనున్నట్లు ఎంపిడిఓ లోపింటి త్రినాథరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు 100రోజుల పరిపాలనలో "ఇది మంచి ప్రభుత్వం" ఎందుకంటే కార్యక్రమంలో బాగంగా అన్నీ గ్రామ పంచాయితీలలో సచివాలయ సిబ్బంది ద్వారా కరపత్రాలు పంపిణీ ద్వారా ప్రజలకు తెలియపరచుట నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ త్రినాదరావు తెలిపారు. అంతేకాకుండా విజన్ 2047 కార్యక్రమంలో భాగముగా ఐదు సంవత్సరాల కార్యాచరణ, 2024-25 నుండి 2028-29 వరకు గ్రామాభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక, (ఇన్ఫ్రాస్ట్రెక్చర్) గ్రోత్, విలేజ్ పొటన్షియల్ ) తయారు చేయు నిమిత్తం ప్రజాభి ప్రాయ సేకరణ కోసం ఈనెల 27న గ్రామ సభలు మండలంలో అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఈ నెల 28, 29న పాఠశాలల్లో విధ్యార్ధులకు పోటీలు నిర్వహించి, 30న మండల స్థాయిప్రణాళిక ఖరారు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల న్నియు సక్రమంగా జరుగుటకు పర్యవేక్షణ కోసం మండల స్థాయి అధికారులను గ్రామాలకు నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో వీరు పర్యవేక్షిస్తారని చెప్పారు.



## గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యంపై అవగాహన

జలుమూరు, సెప్టెంబర్ 20 (వార్త): జలుమూరు మండలం లింగాలవలసస జెడ్పీహెచ్ స్కూల్లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించామని హెచ్ఎం ఉంగటి అప్పలసూర్యనారాయణ తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, తాగు నీరు, హ్యాండ్ వాష్, కలుషిత నీరు అంశలపై అవగాహన కల్పించారు. వ్యాధుల గురించి వివరించామన్నారు. టీచర్స్ శ్రీనివాసరావు, రమణమూర్తి, విశ్వనాథం, దమయంతి, కాత్యాయనీ, జలవనరుల శాఖ సిబ్బంది మురళి మోహన్ పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413